క్లుప్తంగా

ఘనంగా కార్గిల్ దివస్



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని సంఘం లక్ష్మీబాయి గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం కార్గిల్ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి యుద్ధవీరులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాండూరులో రిజర్వేషన్ డే వేడుకలు

తాండూరు టౌన్: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాండూరులో బుధవారం రిజర్వేషన్ డే వేడుకలు నిర్వహించారు. కొల్హాపూర్ సంస్థానాధీశులు ఛత్రపతి సాహు మహరాజ్ తొలిసారిగా పేదలకు రిజర్వేషన్ కల్పించిన రోజును పురస్కరించుకుని రిజర్వేషన్ డే పేరుతో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా మైనార్టీ కన్వీనర్ అమ్జద్ అలీ, నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యమూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు అరుణ్‌రాజ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

ధారూరులో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ధారూరు: మండల కేంద్రలో వికారాబాద్ మాశారద ఆస్పత్రి అధ్వర్యంలో బుధవారం యూరాలజీ ఉచిత వైద్య శిబిరాన్ని ధారూరు సర్పంచ్ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య ప్రారంభించారు. శిబిరంలో కిడ్నీ, మూత్రకోశ, గర్భకో, ఎముకలు, నరాలకు సంబంధించి వ్యాధులున్న వారితో పాటు సాధారణ జబ్బులున్న వారికి వైద్యం అందించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో యూరాలజిస్ట్ డాక్టర్ రాహీ, జనరల్ డాక్టర్ గాయత్రి కూరపాటి, ఆస్పత్రి మేనేజర్ వంశీధర్‌గౌడ్, వైద్య శిబిరం ఇన్‌చార్జి రాజవర్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

గుంతల రోడ్డుపై వరినాట్లు



వరినాట్లు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అనంతగిరి: యువజన కాంగ్రెస్ నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. వికారాబాద్ మండలంలోని రోడ్ల దుస్థితిని అద్దం పట్టేలా.. బుధవారం పీలారం రోడ్డుపై వరినాట్లు నాటి నిరసన తెలిపారు. స్థానిక అధికార పార్టీ నాయకులు, అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయాలని వారు కోరారు.

టార్గెట్ పూర్తిచేయాలి

ఎంపీడీఓ సత్తయ్య

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని అత్వెల్లి గ్రామాన్ని బుధవారం ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ నాగరాజు సందర్శించారు. గ్రామంలోని హరిత నర్సరీ, ఎవెన్యూ ప్లాంటేషన్, శ్మశానవాటిక, డంపింగ్ యార్డు తదితర వాటిని పరిశీలించారు. గ్రామంలో పెద్దఎత్తున మొక్కలు నాటాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం: సర్పంచ్



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న సర్పంచ్ రవి

కుల్కచర్ల: వర్షాలకు ఇళ్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని బండమీదితండా సర్పంచ్ రవి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బండమీదితండా పంచాయతీ అనుబంధ గ్రామం ఘండిచెరువు ప్రాంతానికి చెందిన కటికె అంజిలయ్య ఇళ్లు వర్షాలకు కూలిపోయింది. ఆ ఇంటిని పరిశీలించిన సర్పంచ్ మాట్లాడుతూ... నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల చాలా ఇళ్లు కూలిపోతున్నాయని.. వారి సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపేదీ?

- నిరాశలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు
- గతంలో ఉద్యోగ భద్రతకు పోరుబాట
- మంత్రుల హామీతో విధుల్లోకి..
- నేటికీ అమలు కాని హామీలు
- మరోసారి నిరసన బాటకు సై!



పాతకొడంగల్ తండాలో బడిబయటి పిల్లల గుర్తింపు సర్వేలో సీఆర్పీ శ్రీనివాస్

కొడంగల్ రూరల్: ముఖ్యమంత్రి, మంత్రుల హామీలు నెరవేరకపోవడంతో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు నిరాశ నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్నారు. గతంలో వీరు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం కోసం పోరుబాట పట్టిన విషయం తెలిసిందే. అప్పట్లో స్పందించిన సీఎం, మంత్రులు సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నా ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి కనీస వేతనం, ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం కోసం ఎదురు చూస్తున్నా స్పందన లేదని పేర్కొన్నారు. సర్వశిక్షా అభియాన్‌లో సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఐఈఆర్‌టీ, కేజీబీవీ సీఆర్‌టీ, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, ఆఫీస్ అసిస్టెంట్లు ఒప్పంద ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సర్వశిక్షా అభియాన్‌లో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని, మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో హక్కుల సాధనకు ధర్నాలు, నిరసనలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. అప్పట్లో సానుకూలంగా స్పందించిన సీఎం ఇప్పటి వరకు తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎంఈఓలు, హెచ్‌ఎంలకు వారధిగా పనిచేస్తున్నామని తెలిపారు. జిల్లా నుంచి వచ్చే రిపోర్టులన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత పాఠశాలలకు చేరవేస్తామని అంటున్నారు. మధ్యాహ్న భోజన వివరాలను పొందుపరుస్తూ అధికారులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సీఆర్పీలు కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు సహాయంగా ఉంటూ బడి బయటి పిల్లల గుర్తింపు, ఎస్‌ఎంసీ సమావేశాల నిర్వహణ, కాంప్లెక్స్ సమావేశాలు, ఎమ్మార్సీ కార్యాలయంలో విధులు, పాఠశాలల అనుసంధానకర్తలుగా, చైల్డ్ ఇన్ఫోలో వివరాల నమోదు తదితర పనులు చేస్తున్నట్లు వివరించారు. సెకండరీ గ్రేడ్ టీచర్ల(ఎస్‌జీటీ)తో సమానంగా వేతనాలు అందించాలని కోరుతున్నారు. తమ సేవలకు గుర్తింపు కల్పించాలని కోరుతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మెరిట్, రోస్టర్, ఇంటర్వ్యూ తదితర అంశాల ఆధారంగా మమ్మల్ని ఎంపిక చేశారు. ఇందుకుగాను పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నా తమను క్రమబద్ధీకరించలేదు. డీఎస్సీ, గురుకుల టీచర్ నియామకాల్లో సీఆర్పీలకు వేయిటేజీ ఇవ్వాలి.

– శశివర్ధన్, సీఆర్‌పీ, గోకఫస్లాబాద్ క్లస్టర్

క్రమబద్ధీకరించాలి



సర్వశిక్షా అభియాన్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి. హక్కుల సాధన కోసం నిరసనలు తెలుపుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.

– గంగ్యానాయక్, ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు



అలుగు పారుతున్న పర్సాపూర్ కింది చెరువు

చెరువులకు జలకళ

కొడంగల్ రూరల్: పట్టణంలోని గాడిబావి శివాలయం వెళ్లే దారిలో ఉన్న షావుకారోని బావి వరుస వర్షాలకు నిండిపోయింది. వేసవికాలంలో నీటి చుక్క లేని పరిస్థితిలో ఉన్న బావి ప్రస్తుతం నిండిపోవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కనే బావి ఉండటంతో రైతులు, బాటసారులు కాసేపు ఆగి సెల్ఫీ దిగుతున్నారు.

అలుగుపారిన చెరువు..

మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామశివారులోని కింది చెరువు అలుగుపారుతోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో మండలంలోని చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరుతోంది. వరుస వర్షాలతో చెరువు అలుగు పారడంతో పర్సాపూర్ గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి..

బొంరాస్‌పేట: బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జాగ్రత్తగా ఉండాలన్నారు. బుధవారం ఆయా చెరువులు, కుంటలను ఆయన పరిశీలించారు. ప్రమాదకర నీటి వనరులతో అప్రమత్తంగా ఉడాలని హెచ్చరించారు. మండల పరిధిలోని కాకర్‌వాణి ప్రాజెక్టు వాగును ఆయన పరిశీలించారు. గండ్లు పడకుండా జాగ్రత్త వహించాలన్నారు.



నిండుకుండలా షావుకారోని బావి

రథయాత్రను జయప్రదం చేయండి

టీఎస్ సీపీఎస్ ఈఎస్ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొడంగల్ రూరల్: పాతపెన్షన్ సాధన రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ ఈఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఇల్లూరి క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో సాధనా సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జులై 29వ తేదీన మధ్యాహ్నం 1:30గంటలకు వికారాబాద్ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ఎన్‌టీఆర్ చౌరస్తా వరకు భారీ నడక ర్యాలీ, అనంతరం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2:30గంటల నుంచి తాండూర్ సమీపంలోని ఖాజాపూర్ గేటు నుంచి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ అనంతరం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 16వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుంచి ప్రారంభమైన సంకల్పయాత్ర ఆగష్టు 12వ తేదీన చలో హైదరాబాద్‌తో ముగుస్తుందన్నారు. యాత్రలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వెటర్నరీ సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి

తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

బంట్వారం: ఓటరు జాబితా పక్కాగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌ఓలకు నిర్వహించిన శిక్షణా శిబిరానికి హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ.. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులను కొత్త ఓటరుగా నమోదు చేయాలని వివరించారు. ఏమైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు కృష్ణారెడ్డి, నటరాజ్, ఆంజనేయులు, సూపరింటెండెంట్ షిండే, ఆర్‌ఐ తులసీరామ్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన ఏఈ

దోమ: హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండాలని ఏఈ అనిల్ రెడ్డి అన్నారు. దోమ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని బుధవారం ఆయన సందర్శించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు అనారోగ్యాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన భోజనం అందించాలని.. నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వరాదని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలనఅనరు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శంకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తాండూరు రూరల్: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎల్లప్ప కుతూరు మైసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రావులపల్లి చంద్రశేఖర్‌గౌడ్ మృతురాలి కుటుంబానికి రూ.4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మల్కాపూర్‌కి చెందిని వెంకట్ అనారోగ్యంతో మృతి చెందాడు. అతడి కుటుంబానికి రూ.4వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట హసన్ పటేల్, రఘుగౌడ్, మొగులప్ప, సంజీవ్‌రెడ్డి, తుల్జప్ప, ముస్తాఫా ఉన్నారు.

బాధిత చిన్నారికి..

కుల్కచర్ల: బడుగుబలహీన వర్గాల ప్రజలకు టీడీపీ అండగా ఉంటుందని చౌడాపూర్ మండల టీడీపీ అధ్యక్షుడు మాసయ్య అన్నారు. చౌడాపూర్ మండలం మందిపల్ గ్రామానికి చెందిన అబ్దుల్ ఉస్మాన్, నస్రీన్ దంపతుల కూతురు కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. స్థానిక నేతల ద్వారా సమాచారం తెలుసుకున్న టీడీపీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ బుధవారం స్థానిక నేతల చేతుల మీదుగా తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5వేలు అందించారు. నాయకులు.. రామస్వామి, సాయి, శేఖర్, బుచ్చయ్య, యాదయ్య, క్రిష్ణ, పవన్, రవి, నరేష్, నర్సింహులు, మల్లేష్, గోరేపాష పాల్గొన్నారు.

చెత్త సేకరణలో ప్రజాప్రతినిధులు



చెత్త సేకరిస్తున్న ఉపసర్పంచ్ ముజ్జుఖాన్

పూడూరు: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు 18 రోజులుగా సమ్మెలో ఉండటంతో గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. చేసేదేమి లేక కొందరు సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పంచాయతీ ట్రాక్టర్‌లను నడుపుతూ గ్రామాల్లో చెత్తను సేకరిస్తున్నారు. బుధవారం చన్గోముల్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ముజ్జుఖాన్, యువజన నాయకులు రాజు, మహేందర్, నసీబ్‌ఖాన్, నర్సింహులు వార్డుల్లో తిరిగి చెత్తను సేకరించారు. మీర్జాపూర్ సర్పంచ్ రవి కార్మికులు ఎవరు రాకపోవడంతో వికారాబాద్ లేబర్ అడ్డా నుంచి కూలీలను తెప్పించి చెత్తను సేకరించడంతో పాటు మురుగుకాలువలను తోడిస్తున్నారు. గ్రామాల్లో ఎవరూ ముందుకు రాకపోవడంతో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

హెల్త్ సూపర్‌వైజర్ అమరేశ్వరి



అవగాహన కల్పిస్తున్న అమరేశ్వరి

మర్పల్లి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని పట్లూర్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ అమరేశ్వరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో సీజనల్ వ్యాధులపై ఆమె అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గోరువెచ్చని నీటినే తాగాలన్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినకూడదన్నారు. వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత చాలా ముఖ్యమన్నారు. భోజనానికి ముందు సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ రాములు, పంచాయతీ కార్యదర్శి తబస్సుమ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

సీఎం కేసీఆర్‌కు జర్నలిస్టుల వినతి



తాండూరు టౌన్: పోస్టుకార్డులు పంపుతున్న జర్నలిస్టులు

కొడంగల్: రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాలు, మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకిషన్ రావు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ముఖ్యమంత్రికి పోస్టుకార్డు రాశారు. పోస్టు కార్డు ద్వారా జర్నలిస్టుల సమస్యలు వివరించారు. ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు పృథ్వీరాజ్, ఫకీరప్ప, కత్తి ప్రభాకర్, అనంత ప్రసాద్, కానుకుర్తి రమేష్, రాకేష్, నరేందర్, శ్రీకాంత్, రాచయ్య, ఆబేద్, నర్సింహులు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కడు పేదరికంలో జర్నలిస్టులు..

తాండూరు టౌన్: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈమేరకు బుధవారం తాండూరు నియోజకవర్గ జర్నలిస్టులు పోస్టుకార్డులపై సమస్యలను రాసి సీఎం కేసీఆర్‌కు పోస్టు చేశారు. ఈసందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలపై అనేకసార్లు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చినా పరిష్కారం కాలేదన్నారు. అనేకమంది జర్నలిస్టులు కడు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. సొంత ఇళ్లు లేకపోవడం, అనారోగ్యాల బారిన పడినప్పుడు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే సీఎం స్పందించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గతంలో జేహెచ్‌ఎస్ కింద జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్‌కార్డులు అమలయ్యేలా చూడాలని, అలాగే కొత్తవారికి హెల్త్‌కార్డులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వెంకటేశం, వేణుగోపాల్ రెడ్డి, రాంచందర్, భీమ్‌సేన్ రావు, నిరంజన్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు ఇవ్వాలి..

అనంతగిరి: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సీఎంకు పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా బుధవారం వికారాబాద్‌లోని పోస్టాఫీస్ వద్ద పోస్టుబాక్స్‌లో జర్నలిస్టులు పోస్టుకార్డులు వేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇల్లు, ఇంటిస్థలాలు ఇవ్వాలన్నారు.

పంచాయతీ భవనం పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..



సర్పంచ్, గ్రామస్తులతో చర్చిస్తున్న ఎంపీఓ

యాలాల: మండల పరిధిలోని బెన్నూరు పంచాయతీ భవనాన్ని ఎంపీఓ యాదయ్య బుధవారం పరిశీలించారు. వర్షాలకు శిథిలావస్థకి చేరిన భవనం, కార్యాలయ అవస్థలపై బుధవారం 'సాక్షి' దినపత్రికలో 'శిథిలావస్థలో పంచాయతీ భవనం' పేరిట కథనం వచ్చింది. ఇందుకు స్పందించిన ఎంపీఓ.. బుధవారం గ్రామంలోని పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ పటేల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తారకచారి, గ్రామస్తులతో చర్చించారు. నూతన భవన నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరైనప్పటికీ గ్రామంలో ప్రభుత్వ స్థలం లేకపోవడంతో కొత్త భవన నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని సర్పంచ్ ఎంపీఓకు వివరించారు. గ్రామంలో అనువైన స్థలం లేకపోవడంతో పాత భవన ప్రదేశంలో కొత్తది నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ను కోరారు. పాత భవనాన్ని కూల్చేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని, త్వరలో భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు శరణుభూపాల్ తదితరులు ఉన్నారు.

పొంచిఉన్న ప్రమాదం



ఎస్సీ హాస్టల్ వైపు వాలిన విద్యుత్ స్తంభం

కుల్కచర్ల: చౌడాపూర్ మండలం మరికల్ గ్రామంలోని ఎస్సీ వసతిగృహం సమీపంలో విద్యుత్తు స్తంభం కిందికి ఒరిగి ప్రమాదకరంగా మారింది. వరుస వర్షాలకు మరింత కిందికి వంగి అటువైపుకు వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారింది. పక్కకే ఎస్సీ వసతి గృహం ఉండటంతో వర్షం వస్తున్న సమయంలో స్తంభం కిందపడితే పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళనకు గురౌతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టండి



బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన తెలుపుతున్న నాయకులు

బొంరాస్‌పేట: మండల పరిధిలోని కొత్తూరు నుంచి యాలాల మండలం దేవనూరు మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు మరింత బురదమయంగా మారడంతో బుధవారం ఆర్టీసీ బస్సుకు అడ్డంగా నిలబడి జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంఘం అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం ఉన్నా రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే గోతులను పూడ్చాలన్నారు.

డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె

తేల్చిచెప్పిన జీపీ కార్మికులు



తాండూరు రూరల్: గుర్రాలకు వినతిపత్రం అందజేస్తూ వినూత్నంగా నిరసన తెలుపుతున్న కార్మికులు

పూడూరు: జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. పూడూరు మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు అహర్నిశలు పనిచేస్తున్నా వారికి గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించేవరకు ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశుద్ధ్య కార్మికులు ఖాజా, బందయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, ముజాహిద్, సంపత్, మహేందర్, నాగరాజు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రాలకు వినతిపత్రం అందజేత..

తాండూరు రూరల్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో వినూత్నంగా గుర్రాలకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులపై చిన్నచూపు తగదు..

కుల్కచర్ల: పంచాయతీ కార్మికులను చిన్నచూపు చూడటం తగదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు బుధవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీపీ కార్మికులు కరోనా సమయం నుంచి నేటివరకు ఎటువంటి ఇబ్బంది ఉన్నా ప్రజలకు సేవలు అందిస్తూ వస్తున్నారన్నారు. అందరి కంటే ఎక్కువ పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపుచూడటం సరైందికాదన్నారు. కార్మికులకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు మైపాల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రలింగం, నాయకులు బాలక్రిష్టారెడ్డి, ఆంజనేయులు, హన్మంతు, వెంకటయ్య, కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య, యాదయ్య, బాలమ్మ, నర్సింహులు, శ్రీనివాస్, రమేష్, నరేష్, షకీల్ పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయాలి..

బొంరాస్‌పేట: గ్రామ పంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ అధ్యక్షురాలు నర్మదకిష్టప్ప డిమాండ్ చేశారు. కార్మికులను చేపట్టిన సమ్మెకు బుధవారం ఆమె మద్దతు తెలిపారు. వీఆర్‌ఏలకు పేస్కేల్ వర్తింపజేసినట్లు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు కార్మికులకు మద్దతుగా ఉంటామన్నారు. జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు.. సుభాష్, దప్పు రాములు, సుధాకర్, మల్లేశ్‌యాదవ్, సద్దాంహుస్సేన్, నర్సమ్మ, కమలమ్మ తదితరులున్నారు.